



# మన భానుపురి

ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం

గురువారం 6 ఆగష్టు 2026 | ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం | పేజీలు :- 3





## శ్రీ వాసవి సేవా సమితి సూర్యాపేట జిల్లా కమిటీకి రవీంద్ర భారతిలో సన్మానం

భానుపురి /హైదరాబాద్

శ్రీ వాసవి సేవా సమితి సూర్యాపేట జిల్లా కేంద్రంలో స్థాపించి గత ఏడు నెలల కాలంలో 150 సభ్యత్వముల సేకరణ తో పాటు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకు గాను గురువారము హైదరాబాద్ లోని రవీంద్ర భారతి లో శ్రీ వాసవి సేవాసమితి 10 వార్షికోత్సవ సందర్భముగా ఏర్పాటు చేసిన సమావేశంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం, కోశాధికారి సోమ ప్రవీణ్ కుమార్ కార్య వర్గ సభ్యులు కొండా అనిల్ కుమార్ ల ను సుప్రీమ్ కోర్టు న్యాయవాది నేరేళ్ల మాల్యాద్రి, యాదగిరి గుట్ట ధర్మకర్త గుండా మల్లయ్య గుప్తా, శ్రీ వాసవి సేవాసమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు పూరి సురేష్ శెట్టి లు శాలువాలు, షీల్డ్ అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యాపేటలో శ్రీ వాసవి సేవా సంస్థ ద్వారా బడుగు బలహీన వర్గాలకు సేవలు అందించాలని తెలిపారు.




ఈ కార్యక్రమంలో ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు శ్రీ వాసవి సేవా సమితి బాధ్యులు పాల్గొన్నారు.

## పబ్లిక్ క్లబ్ కు వెంటనే ఎన్నికలు నిర్వహించాలి

భానుపురి/సూర్యాపేట టౌన్

సూర్యాపేట పబ్లిక్ క్లబ్ కమిటీ పదవి కాలం ముగిసినందున , వెంటనే క్లబ్ ను స్వాధినం చేసుకోవాలని పబ్లిక్ క్లబ్ సభ్యులు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్ ఆద్వర్యంలో పలువురు నాయకులు సూర్యాపేట ఆర్ డి వొ వేణుమాధవ్ ను కలిసి పబ్లిక్ క్లబ్ కమిటీ గడువు ముగిసిన సందర్భంగా ఎన్నికలు నిర్వహించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కౌన్సిలర్ డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్ మాట్లాడుతూ పబ్లిక్ క్లబ్ కమిటీ రెండు సంవత్సరాల పదవి కాలం ముగిసినందున వెంటనే పబ్లిక్ క్లబ్ ను స్వాదినం చేసుకుని ఎన్నికలు నిర్వహించాలని చెప్పారు. నేటి వరకు వున్న వచ్చిన ఆదాయం రెండు కోట్ల రూపాయలను స్వాధీనం చేసుకోవాలని అన్నారు. ప్రజాస్వామ్య పద్దతిలో పబ్లిక్ క్లబ్ కమిటీ నడుచుకోవాలని, ఎన్నికలకు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, జిల్లా యూత్ కాంగ్రెస్ అద్యక్షులు ఎలిమినేటి అభినయ్, నాయకులు అబ్దుల్ రహీం, ముదిరెడ్డి రమణారెడ్డి, పోలగాని బాలు గౌడ్, ఫరూఖ్, ఎడ్ల వీర మల్లు, రావుల రాంబాబు, సాయి నేత, కౌన్సిలర్ లు చిలుముల సునీల్ రెడ్డి, నాగుల వాసు, క్లబ్ సభ్యులు పెద్దిరెడ్డి గణేష్, తప్పి గాంధి, పోతుగంటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## డ్రైవర్ లు ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించాలి

భానుపురి/సూర్యాపేట టౌన్

జాతీయ రహదారిపై టాక్సీలు నడిపే డ్రైవర్లు ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించాలని, రోడ్డు భద్రతపై కలిగి వుండాలని ఎఐసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక శ్రీలక్ష్మి గార్డెన్లో జరిగిన ఆర్ డి ఆర్ లైట్ మోటార్స్ వెహికల్స్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. లైట్ మోటర్ వెహికిల్స్ అసోసియేషన్ అధ్యక్షులు గా ఏకగ్రీవంగా ఎన్నికైన కాసాని పాపయ్య గౌడ్ కు , రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జంగం మహేష్, కమిటి సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సమావేశంలో మాజి మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ డ్రైవర్ లు తమ వాహనాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని, ప్రయాణికుల తో మర్యాదగా నడచుకోవాలని అన్నారు. ప్రయాణికులు మళ్లీ తమ కారులోనే ప్రయాణం చేసే విధంగా మెప్పించాలని అన్నారు. యూనియన్ ద్వారా ప్రతి ఒక్కరికి హెల్త్ ఇన్సూరెన్స్ లభించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. సమస్యలు వుంటె సామరస్యంగా పరిష్కరించుకోవాలని అన్నారు. జాతీయ రహదారిపై నిత్యం ప్రయాణించే టాక్సీ క్యాబ్ డ్రైవర్లు జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గుడిపాటి నరసయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, పారుక్, నిఖిల్ , యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఉపేందర్, ఎల్బీనగర్ అధ్యక్షులు జానీ, సంఘం మాజి అద్యక్షులు షారుఖ్ , సిద్దిక్, కప్ప ఉపేందర్, గోదాల సైదులు, పెరుమాళ్ల ప్రవీణ్, బాలాజి, చందు, సైదులు, సాయి, నాగేంద్ర, పలువురు నాయకులు పాల్గొన్నారు



## ఆచార్య జయశంకర్ జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి

-మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి

భానుపురి/సూర్యాపేట టౌన్

ఆచార్య జయశంకర్ జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. సూర్యాపేట మున్సిపాలిటీ కార్యాలయంలో ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ చిత్రపాటనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అనేక ఉద్యమాలు జరిగాయని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో రాష్ట్రం అభివృద్ధి కి బాటలు పడినాయని అన్నారు. సూర్యాపేట మున్సిపాలిటీ ని అన్నిరంగాలలో అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ హన్మంతరెడ్డి, వైస్ చైర్మన్ షఫి వుల్లా, కౌన్సిలర్ , కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వెలుగు వెంకన్న. కౌన్సిలర్ లు గుణగంటి హేమ సతీష్, మన్నెం అరుణమల్లేష్, తహెర్ మున్నీర్ , ధరావత్ విజయ, నాయకులు బండారు వెంకన్న,పోతురాజు అనిల్, మున్సిపల్ ఇ ఇ కిరణ్, డి ఇ ప్రణయ్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ మాధవి, గౌసుద్దిన్, జూనియర్ అసిస్టెంట్ లు యాదగిరి, ఎస్ ఎ న్ ఆర్ ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.




## శిశు ఆరోగ్యానికి తల్లిపాలే అమృతం



భానుపురి/ సూర్యాపేట

శిశువుల ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు తల్లిపాలే అమృతంతో సమానమని కౌన్సిలర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెలుగు వెంకన్న అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 48వ వార్డు అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పుట్టిన గంటలోపే శిశువుకు తల్లిపాలు పట్టించడం ఎంతో అవసరమన్నారు. తొలి ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే ఇవ్వడం వల్ల శిశువుకు అవసరమైన సంపూర్ణ పోషకాలు అందడంతో పాటు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న తల్లిపాల వారోత్సవాల లక్ష్యాన్ని ప్రతి కుటుంబానికి చేరవేయాలని, తల్లిపాలపై ఉన్న అపోహలను తొలగించి అవగాహన కల్పించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీల సూపర్వైజర్ అంజలి, అంగన్వాడీ టీచర్స్ నాగలక్ష్మి, అనంతలక్ష్మి, ఆయాలు సోమలక్ష్మి, రేణుక, పిల్లలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో కోట మైసమ్మ బోనాలు నిర్వహిద్దాం

-ఆగస్టు 16న బోనాల ఉత్సవాలు.. 48 వార్డుల ప్రజలు పాల్గొనాలి

-కౌన్సిలర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెలుగు వెంకన్న



భానుపురి /సూర్యాపేట కల్చరల్

భక్తిశ్రద్ధలతో కోట మైసమ్మ బోనాల ఉత్సవాలను నిర్వహించి విజయవంతం చేయాలని కౌన్సిలర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెలుగు వెంకన్న పిలుపునిచ్చారు. గురువారం రాత్రి సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 48వ వార్డు శ్రీశ్రీ కోట మైసమ్మ దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 16న కోట మైసమ్మ బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆగస్టు 15న పట్టు వస్త్రాలు, జలబిందాలతో ఊరేగింపుగా అమ్మవారికి సమర్పిస్తామని చెప్పారు. బోనాల ఉత్సవాలకు 48 వార్డుల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. దేవాలయ అభివృద్ధికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీలకతీతంగా ప్రజాప్రతినిధులు, నాయకులందరినీ ఉత్సవాలకు ఆహ్వానించి దేవాలయ అభివృద్ధికి సహకారం అందించాలని కోరుతామని చెప్పారు. అలాగే నవరాత్రి ఉత్సవాలను ప్రతిరోజూ అన్నదాన కార్యక్రమాలతో అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు నల్లమేకల వెంకన్న, ఈర్ల వాసు, ఇండ్ల వీరయ్య, శ్రీధర్, కోల నిరంజన్, నక్కల శ్రీనివాస్, అంజమ్మ, లక్ష్మీనారాయణ, కోల వీరేందర్, సైదులు, అర్చకులు శ్రీనివాసాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు



భానుపురి/సూర్యాపేట టౌన్.

ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం అని సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ అన్నారు. తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ స్ఫూర్తిప్రదాత ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతిని పురస్కరించుకుని గురువారం సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో జయంతి వేడుకలు నిర్వహించడం జరిగ్8నది. ఈ సందర్భంగా ఎస్పి నరసింహ ఐపిఎస్ గారు ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి స్మరించుకున్నారు. తెలంగాణ ప్రాంత ప్రజల హక్కులు, అభివృద్ధి, ఆత్మగౌరవం కోసం ఆయన జీవితాంతం కృషి చేశారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావడంతో పాటు ఉద్యమానికి సిద్ధాంతపరమైన దిశానిర్దేశం చేయడంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడీ, డిసిఆర్బి డిఎస్పీ రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ మగ్దుం అలి, ఆర్ఐ జానయ్య, ఆర్ఎస్ఐ లు సురేష్, రాజశేఖర్, సాయిరాం, అన్వర్, అశోక్, సీసీ సందీప్, పోలీస్ సిబ్బంది పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్‌కు ఘనంగా నివాళు లర్పించారు.

# ఎం ఎల్ ఎఫ్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక




-మాదిగ లాయర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులుగా మీసాల శ్రీను

-అధికార ప్రతినిధిగా చిత్రం విశ్వనాథ్

భానుపురి /సూర్యాపేట టౌన్

జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్టు ప్రాంగణంలో మాదిగ లాయర్స్ ఫెడరేషన్ జిల్లా నూతన కమిటీ ఎన్నికైంది. మాదిగ లాయర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులుగా మీసాల శ్రీను, ఉపాధ్యక్షులుగా ఏల్పుల మోష, అధికార ప్రతినిధిగా చిత్రం విశ్వనాథ్, ప్రధాన కార్యదర్శిగా దర్శనం దావీదు, జాయింట్ సెక్రటరీగా బచ్చలకూర గోపి, కోశాధికారిగా మామిడి మట్టయ్య లు నియమితులయ్యారు. ఈ మేరకు పద్మశ్రీ మహాజన మందకృష్ణ ఆదేశాల మేరకు జాతీయ అధ్యక్షులు వీర దాసు వెంకటరత్నం, అధికార ప్రతినిధి డప్పుకు మల్లయ్యలు గురువారం నియామక పత్రం అందజేశారు. కార్యవర్గ సభ్యులుగా కె.ఎస్ చందన, రక్తపు రాము, కోట అంజిబాబు, మంద వెంకటేశ్వర్లు, వడ్డేపల్లి సందీప్, మల్లెపాక రవి, పడిశాల సతీష్, ఎన్నికయ్యారు. నూతన కమిటీ నియామకానికి సహకరించిన మాదిగ లాయర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి డప్పుకు మల్లయ్య, సూర్యాపేట, తుంగతుర్తి, హుజూర్నగర్, కోదాడ, మాదిగ లాయర్స్ ఫెడరేషన్ న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశ్రీ మహాజన మందకృష్ణ ఆశీస్సులతో మాదిగ లాయర్స్ ఫెడరేషన్ బలోపేతానికి వారి సంక్షేమానికి అహర్నిశలు పాటుపడతానని తెలిపారు. కార్యక్రమంలో మాదిగ లాయర్స్ ఫెడరేషన్ న్యాయవాదులు పాల్గొన్నారు

# కరెంటు కాటుకు ఆహ్వానం

-కరెంటు స్తంభానికి ప్రమాదకరంగా ఆన్ ఆఫ్ స్విచ్ బోర్డు..

భానుపురి/సూర్యాపేట టౌన్

సూర్యాపేట జిల్లా కేంద్రం 7వ వార్డులో విద్యుత్ స్తంభానికి అమర్చిన ఆన్ ఆఫ్ స్విచ్ బోర్డు ప్రమాదకరంగా ఉండడంతో స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బహిరంగంగా ఉండే ఈ స్విచ్ బోర్డు సరైన భద్రతా కవచం లేకపోవడంతో చిన్నారులు, పాదచారులు, వర్షాకాలంలో అక్కడి నుంచి వెళ్లేవారికి విద్యుత్ ప్రమాదం సంభవించే అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు. విద్యుత్ స్తంభాలకు అమర్చే స్విచ్ బోర్డులు భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని, బహిరంగంగా ప్రమాదకరంగా ఉండే విద్యుత్ పరికరాలను వెంటనే సరిచేయాలని విద్యుత్ భద్రతా మార్గదర్శకాలు సూచిస్తున్నాయి. సంబంధిత అధికారులు ప్రమాదం జరిగే వరకు వేచి చూడకుండా, వెంటనే స్విచ్ బోర్డును సురక్షితంగా మార్చి ప్రజల ప్రాణాలకు ముప్పు లేకుండా చర్యలు చేపట్టాలని 7వ వార్డు ప్రజలు విద్యుత్ శాఖ అధికారులను కోరుతున్నారు.



## అత్యవసరం, ఆపద ఏదైనా ‘డయల్ 112’ కు కాల్ చేయండి

భానుపురి/సూర్యాపేట ఎస్పీ కార్యాలయం




ప్రజలకు అత్యవసర సమయాల్లో తక్షణ రక్షణ, సహాయం అందించేందుకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన ‘డయల్ 112’ (ఆల్ ఇన్ వన్) సేవలను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట జిల్లా పోలీస్ ఎస్పీ నరసింహ ఒక ప్రకటనలో కోరారు. జిల్లాలో ఈ సేవలు ప్రారంభమైన మొదటి రోజే అద్భుత స్పందన లభించిందని తెలిపారు. కేవలం మొదటి 12 గంటల వ్యవధిలోనే డయల్ 112 నంబర్‌కు 57 ఫిర్యాదులు వచ్చాయని వెల్లడించారు. ఈ ఫిర్యాదులపై జిల్లా పోలీసులు అత్యంత వేగంగా స్పందించి, బాధితులకు తక్షణమే రక్షణ అవసరమైన సేవలను అందించారని అభినందించారు. ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం 18 రకాల అత్యవసర సేవలను ఒకే ఒక్క ‘డయల్ 112’ నంబర్ పరిధిలోకి తీసుకువచ్చిందని ఎస్పీ వివరించారు. ప్రమాదాలు, ఆపదలు, శాంతిభద్రతల సమస్యలు లేదా మరేదైనా అత్యవసర పరిస్థితి ఎదురైనప్పుడు ఎలాంటి సంకోచం లేకుండా 112 నంబర్‌ను సంప్రదించాలని ఆయన సూచించారు. విపత్కర పరిస్థితుల్లో ఉన్న ప్రజలను కాపాడేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటుందని ఎస్పీ నరసింహ స్పష్టం చేశారు.

## తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ కృషి మరువలేనిది

భానుపురి /సూర్యాపేట టౌన్




తెలంగాణ రాష్ట్ర సాధనలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ కృషి మరువలేనిదని ఆమ్ ఆద్మీ పార్టీ సూర్యాపేట జిల్లా కన్వీనర్ ఇందారపు రాజ మల్లయ్య అన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ సూర్యాపేట జిల్లా కార్యాలయంలో జిల్లా కన్వీనర్ ఇందారపు రాజమల్లయ్య ఆధ్వర్యంలో, తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ గారి 92వ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలదండ వేసి ఆయన సేవలను కొనియాడారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి అహర్నిశలు శ్రమించిన ప్రముఖ సిద్ధాంతకర్త, ఆర్థిక శాస్త్రవేత్త, విద్యావేత్త, కాకతీయ విశ్వవిద్యాలయం వైస్-చాన్సలర్‌గా పనిచేసిన తెలంగాణా జాతిపితా, అలుపెరుగని పోరాత యోదుడు ని తెలంగాణకు ఆయన జీవితాన్ని అంకితం చేశాడని గొప్ప మహనీయుడని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం కృషి చేసిన ఆయన మనందరికి ఆదర్శమని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆప్ నాయకులు తక్కెలపల్లి శ్యామ్ కుమార్, గ్యార అంజయ్య, మెరుగు విక్రమేంద్ కుమార్, సుంచు నర్సింహా, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియకు రాజకీయ పార్టీలు సహకరించాలి

-రాజకీయ పార్టీల ప్రతినిధుల సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ వెల్లడి

భానుపురి/సూర్యాపేట కలెక్టరేట్



భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో చేపట్టిన ‘ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను అత్యంత పారదర్శకగా, తప్పుల్లేకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం కలెక్టరేట్ వి సి హాల్ నందు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఓటర్ల నమోదు మరియు సవరణ ప్రక్రియ వేగంగా సాగుతోందని తెలిపారు. షెడ్యూల్ ప్రకారం జూలై 24 తో ముగియాల్సిన బీఎల్‌ఓల ఇంటింటి సర్వే గడువును, క్షేత్రస్థాయిలో మరింత పకడ్బందీగా నిర్వహించేందుకు ఆగస్టు 10 వ తేదీ వరకు పొడిగించినట్లు ఆయన ప్రకటించారు. జిల్లాలోని నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎన్యూమరేషన్ ప్రక్రియ 100 శాతం పూర్తయిందని, సేకరించిన సమాచారాన్ని ఆన్‌లైన్ చేసే డిజిటలైజేషన్ ప్రక్రియ 100 శాతం పూర్తి అయినదని తెలిపారు. ఓటర్ల జాబితాలో ఒకే వ్యక్తికి రెండు ఓట్లు ఉండటం, చనిపోయిన వారి పేర్లు అలాగే ఉండటం వంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

క్షేత్రస్థాయిలో పార్టీ నాయకులు బీఎల్‌ఓ, బియల్ఎలతో అవగాహన చేసుకుని ఆగస్టు 10వ తేదీ వరకు గడువు ఉన్నందువలన తప్పులు లేకుండా చూసుకో వాలని, ఇంటింటికీ వెళ్లి ఓటరు వివరాలను ధ్రువీక రించు కోవాలన్నారు. 2026 జనవరి 1 నాటికి 18 ఏళ్లు నిండే యువతీ యువకులందరూ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాల ని రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. ఈ సమీక్షలో కొత్త పోలింగ్ స్టేషన్ల పై రాజకీయ పార్టీ నాయకులతో చర్చించడం జరిగింది. జిల్లాలోని ఓటర్లు తమ ఓటు హక్కును సరిచూసుకోవాలని, బీఎల్‌ఓలు ప్రతి రాజకీయ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లను నియమించుకుని, ఓటర్ల జాబితా ప్రక్షాళనలో అధికారులకు సహకరించాలని ఈ సందర్భంగా సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.హరిసింగ్, డిఆర్ఓ ప్రేమ్ రాజ్, సి సెక్షన్ సూపర్డెంట్ రాజేందర్ రెడ్డి, కాంగ్రెస్ నుండి సిహెచ్ రాజేశ్వరరావు,బి జె పి నుండి చల్లమల్ల నరసింహ, ఎండి హాబిద్, బి ఎస్ పి నుండి ఎం.స్టాలిన్, బిఆర్ఎస్ నుండి కరుణాకర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నుండి డి.రమేష్ తదితరులు పాల్గొన్నారు

# టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు

-సంఘం బలోపేతంతో పాటు సమస్యలపై పోరాటం

భానుపురి /సూర్యాపేట టౌన్

జిల్లా కేంద్రంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పాల్వాయి జానయ్య, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి నందిపాటి సైదులు, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.కె చాంద్ పాషా సూపర్ టీవీ రిపోర్టర్ ఎస్.కె ఆషిఫ్ కు సభ్యత నమోదు రసీదు అందజేశారు. అనంతరం జిల్లా అధ్యక్షులు పాల్వాయి జానయ్య మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా సభ్యత్వ నమోదు ముమ్మరంగా కొనసాగుతోంది. ఎన్నో ఏండ్లుగా జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి నోచుకోక, కనీస వేతనం లేక అరకొర జీతాలతో కాలం వెళ్లదీస్తున్న జర్నలిస్టులు ఇకపై సమస్యల పరిష్కారానికి సమిష్టి పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వాలు కంటితుడుపు చర్యగా చర్యలు చేపట్టడమే తప్ప జర్నలిస్టులకు, వారి కుటుంబాలకు ఎలాంటి భరోసా ఇవ్వలేకపోతున్నాయన్నారు. జర్నలిస్టులకు ప్రభుత్వం ఇండ్లు, ఇళ్ల స్థలాలు కేటాయించాలని, అదేవిధంగా అర్హులైన జర్నలిస్టులకు పూర్తిస్థాయిలో అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డుల మంజూరు చేయాలని కోరారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులుగా ఉంటున్న వర్కింగ్ జర్నలిస్టులపై చిన్న చూపు తగదని అన్నారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని వారు



పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చివ్వేంల మండల అధ్యక్షులు కొంగల సతీష్, కార్యవర్గ సభ్యులు సందీప్, భిక్షం గౌడ్, జంపయ్య, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నెల రోజుల పాటు సురక్షా కా తిరంగా ప్రచారం

భానుపురి/హైదరాబాద్

రాష్ట్రాన్ని సైబర్ నేరాల రహితంగా మార్చే లక్ష్యంతో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో భారత స్వాతంత్ర్య వేడుకల స్ఫూర్తితో, జాతీయ సైబర్ జాగరూకత దివస్‌ను పురస్కరించుకుని సురక్షా కా తిరంగా అనే నెల రోజుల ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించింది. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో ఐసీసీసీ లో రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్, టీజీసీఎస్‌బీ డైరెక్టర్ శిఖాగోయెల్‌తో కలిసి ఈ ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ అనే నిరంతర అవగాహనలో భాగంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ.. జాతీయ పతాకంలోని మువ్వన్నెల స్ఫూర్తితో ప్రజలను అప్రమత్తం చేసి సైబర్ మోసాల నుంచి రక్షించేలా ఈ ప్రచారం కోనసాగుతుందన్నారు. ఈ ప్రచారం తొలిరోజే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఏకకాలంలో 722 అవగాహన కార్యక్రమాలను నిర్వహించి సుమారు లక్ష మందికి పైగా ప్రజలను భాగస్వాములను చేయడం ఒక మైలురాయిగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్లు, ఎస్పీలతో పాటు పలు జిల్లాల కలెక్టర్లు కూడా పాల్గొని, ప్రభుత్వం ఈ సమస్యను ఎంత సీరియస్‌గా తీసుకుంటుందో చాటిచెప్పారని వెల్లడించారు. అనంతరం టీజీసీఎస్‌బీ డైరెక్టర్ శిఖాగోయెల్ మాట్లాడుతూ.. పెరుగుతున్న సాంకేతికతతో పాటు సైబర్ నేరగాళ్లు కొత్త పుంతలు తొక్కుతున్నారని, ముఖ్యంగా స్టాక్ మార్కెట్ ట్రేడింగ్, బిజినెస్ ఇన్వెస్ట్‌మెంట్ పేరుతో జరిగే మోసాలు ఆందోళన కలిగిస్తున్నాయని తెలిపారు. అలాగే డిజిటల్ అరెస్ట్ పేరుతో అమాయకులను భయపెట్టి డబ్బులు గుంజే ముఠాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఈ నెల రోజుల ప్రచారం లో మొదటి వారం విద్యార్థులు, యువతపై, రెండో వారం వృత్తి నిపుణులు, ఉద్యోగులపై, మూడో వారం వృద్ధులు, వివిధ సంఘాలపై దృష్టి సారిస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. చివరి వారంలో రాష్ట్రవ్యాప్త ప్రతి పౌరుడికి సైబర్ భద్రతపై సమాచారం చేరేలా ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. సైబర్ మోసగాళ్ల బారిన పడకుండా ఉండాలంటే నమ్మే ముందు ఒక్కసారి ఆలోచించాలని అన్నారు. ఒకవేళ ఎవరైనా మోసపోతే, గోల్డెన్ అవర్ లో నేరం జరిగిన వెంటనే ఫిర్యాదు చేయడం వల్ల పోగొట్టుకున్న డబ్బును తిరిగి పొందే అవకాశాలు ఉంటాయని శిఖాగోయెల్ స్పష్టం చేశారు.




# ఘనంగా శ్రీ వాసవి సేవా సమితి 10వ వార్షికోత్సవం



భానుపురి/ హైదరాబాద్

శ్రీ వాసవి సేవా సమితి పదవ వార్షికోత్సవాన్ని గురువారం హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సుప్రీంకోర్టు న్యాయమూర్తి నేరెళ్ల మాల్యాద్రి, యాదగిరిగుట్ట ధర్మకర్త గుండా మల్లయ్య గుప్త, మోటివేటర్ గంప నాగేశ్వరరావు తో పాటు శ్రీ వాసవి సేవాసమితి వనపర్తి జిల్లా నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ వాసవి సేవాసమితి వనపర్తి జిల్లా నూతన కమిటీ ప్రమాణ స్వీకారం మహోత్సవం ఘనంగా నిర్వహించారు. శ్రీ వాసవి సేవాసమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు పూరి సురేష్ శెట్టి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించగా ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుండి పలువురు శ్రీ వాసవి సేవా సమితి జిల్లా బాధ్యులు పాల్గొన్నారు. ఆర్యవైశ్యుల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. సూర్యాపేట కు చెందిన పేరిణి బ్రదర్స్ గరిణె సాయి కుమార్ గరిణె సంతోష్ కుమార్ లు ప్రదర్శించిన పేరిణి శివతాండవం పలువురిని ఆకర్షించింది. ఈ కార్య క్రమంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం, కోశాధికారి సోమ ప్రవీణ్, కార్యవర్గ సభ్యులు కొండ అనిల్ తో పాటు పలువురు నాయకులు ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.









# లింగయ్య మృతి తీరని లోటు

## -ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం



కట్టంగూర్, ఆగస్టు 6:

కట్టంగూర్ మండలంలోని నారెగూడెం గ్రామానికి చెందిన భాషాపాక లింగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం గురువారం నారెగూడెం చేరుకుని, లింగయ్య మృతదేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులైన డిఆర్డిఏ ఉద్యోగి భాషపాక చంద్రశేఖర్ ను, ఇతర కుటుంబ సభ్యులను పరామ ర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ మాజీ జెడ్పిటిసి మాద యాదగిరి, గ్రామ సర్పంచి కురిమిల్ల మల్లేష్, ఉప సర్పంచ్ దుప్పెల్లి శంకరయ్య, నల్లకుంటబోల్లు సర్పంచ్ పొన్నబోయిన సత్యనారాయణ, నాయకులు ఆకుల సోమేశ్వర్ గౌడ్, ఆకుల నర్సింహ, డి ఆర్ డి ఏ ఉద్యోగులు మోహన్ రెడ్డి, చౌగొని వినోద తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



కట్టంగూర్, ఆగస్టు 6:

లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యంలో, సూర్యాపేట లయన్స్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో గురువారం ఐటిపాముల గ్రామంలో ఉచిత కంటి మరియు డయాబెటిస్ వైద్య శిబిరాన్ని వైభవంగా నిర్వహించారు. మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కత్తుల నరేందర్ రజని దంపతుల ఆర్థిక సహకారంతో ఈ శిబిరం రూపుదిద్దుకుంది. గ్రామస్తులకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో మొత్తం 150 మందికి కంటి స్క్రీనింగ్ పరీక్షలు, 150 మందికి డయాబెటిస్ (షుగర్) పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. కాటరాక్ట్ తదితర కంటి సమస్యలతో శస్త్రచికిత్స అవసరమైన 25 మంది రోగులను గుర్తించి, ఉచిత ఆపరేషన్ల నిమిత్తం సూర్యాపేట లయన్స్ కంటి ఆసుపత్రికి రిఫర్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జెడ్‌సీ డెంకల సత్యనారాయణ మాట్లాడుతూ కంటి సమస్యలను ప్రాథమిక దశలోనే గురించడం ద్వారా దృష్టి లోపాలను నివారించ వచ్చని సూచించారు. గ్రామీణ పేదల కోసం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం జీఈటీ కోఆర్డినేటర్ ఎర్ర శంభులింగారెడ్డి, ఐ డొనేషన్ కోఆర్డినేటర్ చంద్రశేఖరరావు నేత్రదానం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ శిబిరంలో సూర్యాపేట లయన్స్ కంటి ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ చామంతి రోగులను పరీక్షించి ఉచితంగా వైద్య సేవలు అందించగా, పిఆర్ఓ రాజు శిబిర నిర్వహణను సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ అధ్యక్షులు గుడిపాటి శివప్రసాద్, కార్యదర్శి మంగదుడ్ల శ్రీనివాస్, ట్రెజరర్ కల్లూరి వెంకన్న, క్లబ్ అడ్వైజర్ రెడ్డిపల్లి సాగర్, మార్కెటింగ్ కోఆర్డినేటర్ బొడ్డుపల్లి వెంకన్న, నాయకులు మాధగోని రామకృష్ణ, గోశిక ఉమాపతి, దండంపెల్లి వెంకన్న, క్లబ్ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.